Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
శుక్రవారం | 12 జూలై 2024 | పేజీలు 8

# డయేరియా రోగులను పరామర్శించిన డిఎంహెచ్‌వో



**ఖాజీపేట సూర్య వాస్తవం:** కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ఖాజీపేట మండలం, మిడుతూరు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా రోగులను వైసిపీనేత రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పరామర్శిం చారు. మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ డాక్టర్ అర్చనలతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. గురువారం సాయంత్రం మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న రెడ్యం అక్కడే ఉన్న జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డితో స్వయంగా.. డి.ఎం.హెచ్.ఓ డా.నాగరాజు తో ఫోన్ ద్వారా చర్చించారు. అదే విధంగా అక్కడే ఉన్న ఎంపీడీవో రమణ , పిఓపిఆర్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ తప్పెటమేరి, ఆమె భర్త తప్పెట చంద్ర లతో కూడా చర్చించారు. ఇంటింటా వెళ్లి సర్వే నిర్వహించాలని, 24 గంటలు వైద్యశాల తెరిచే ఉంచాలని, 24 గంటలు డాక్టర్లను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, గ్రామంలో బ్లీచింగ్ చల్లించాలని, డయేరియా రావడానికి కారణాలను కనుక్కొని నివారణకు చర్యలు చేపట్టాలని చర్చల సందర్భంగా అధికారుల దృష్టికి ఆయన తెచ్చారు. డయేరియా రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదని, అన్ని రకాల మందులు డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంచుతామని, ఈ విషయాన్ని గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లాలని డీఎంహెచ్ఓ కోరినట్లు తెలిపారు.



# వైసీపీ అధిష్టానంపై కదిరి మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ఫైర్...

**-ప్రాణాలు తెగించి పార్టీ కోసం పని చేస్తే..... సస్పెండ్ చేస్తారా**

**-కుక్కలు చింపిన విస్తరిలా ఉన్న పార్టీని ఏకతాటిపై నిలబెట్టా - వైసీపీ మోసం నన్ను మోసం చేసింది**

**- కోవర్టుల వల్లే కదిరి నియోజకవర్గంలో వైసీపీ ఓడిపోయింది - జగన్మోహన్ రెడ్డి ఏనాడు పిలిచి నాతో మాట్లాడలేదు**

**- అధికార పక్షానికి సహకరిస్తా.....అందరితో చర్చించి త్వరలో నిర్ణయం ప్రకటిస్తా**

**- కంటతడి పెట్టిన కదిరి మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి**

**కదిరి (సూర్య వాస్తవం):**కుక్కలు చింపిన విస్తరిలా ఉన్న పార్టీని ఏకతాటిపై నిలిపా...నిన్నటి దినం సోషల్ మీడియా ద్వారా పత్రికల ద్వారా కదిరి మాజీ శాసనసభ్యులనైన డాక్టర్ పి వి సిద్ధారెడ్డి అయినా నన్ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినానన్న ఉద్దేశంతో పార్టీ నుండి నన్ను సస్పెండ్ చేసినట్లు తెలిసినది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ఏనాడు కూడా తాను వ్యతిరేకంగా ప్రవర్తించలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే తనను ఎంతగానో అవమానించిందన్నారు. గత పది సంవత్సరాలుగా పార్టీని తన భుజస్కందాలపై మోస్తూ కుక్కలు చింపిన విస్తరిలా ఉన్న పార్టీని ఏకతాటికి తీసుకొచ్చామన్నారు. 2014లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపించామని, గెలిచిన రెండు సంవత్సరాల కాలంలోనే అభ్యర్థి పార్టీ ఫిరాయించి పార్టీకి దిక్కులేని సమయంలో తన శక్తికి మించి పార్టీ కోసం పనిచేశామన్నారు. పాదయాత్ర అంటే ఏమిటో రాష్ట్రానికి తాను సమన్వయకర్తగా ఉన్నప్పుడు పరిచయం చేసామన్నారు. ఆనాటి నుండి తను ఏ పదవి ఆశించకుండా పనిచేస్తుంటే 2019 సంవత్సరంలో శాసనసభ్యులుగా అవకాశం ఇచ్చిన సమయంలో అఖండమైన మెజార్టీతో అధికారం చేపట్టామన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి 24 గంటలు 365 రోజులు కూడా ప్రజలకు మరియు కార్యకర్తలకు అండగా నిలుస్తూ ఒకవైపు పార్టీని బలోపేతం చేస్తూనే మరోవైపు కదిరి నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడ్డామన్నారు. కదిరి నియోజకవర్గంలో అధికారం చేపట్టిన నాటి నుండి దాదాపు 130కి పైగా రహదారులు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. హంద్రీనీవా నీటితో నియోజకవర్గంలో గల ప్రతి చెరువును నింపాలన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్ చుట్టూ వెంటపడి మరి

మిగతా 2లో

# రైతుల పొలాల్లో ఉపాధిపథకం క్రిందపండ్ల మొక్కల నిర్వహణ

**-కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం క్రింద రైతుల పొలాల్లో నాటే పండ్ల మొక్కల నిర్వహణ పనులు పక్కాగా అమలవ్వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. గురువారం ఉదయం డ్వామా శాఖ ఆధ్వర్యంలో చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం మరియు బలిజ పల్లెలలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పనుల ద్వారా ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు రైతుల పొలాల్లో నాటే పండ్ల మొక్కల నిర్వహణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నమండెం మండలం మల్లూరు గ్రామంలో మామిడి తోట కోసం ఏర్పాటుచేసిన ఒక భూమిలో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పనులను. ఒక మామిడి చెట్టును నాటి ప్రారంభించారు. అనంతరం ఆ పనుల కోసం వచ్చిన

మిగతా 2లో

# డయేరియా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-విసి ద్వారా మండల స్థాయి అధికారులతో సమీక్ష**

**-నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై సస్పెన్షన్ వేటు తప్పదు**

**-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**




**కడప సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ జిల్లాకు డయేరియా రహిత, ఆరోగ్యసహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో కడప నగర కమీషనర్

మిగతా 2లో

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in





## మహా దేవుని దర్శించుకున్న ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)** రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు కోసం స్థానిక కూటమి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దోర్నాల నుంచి శ్రీశైలం వరకు కాలినడక మార్గాన అక్కడికి చేరుకున్న శ్రీదర్ గురువారం ఇష్ట కామేశ్వరీ, శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలు, రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలుతో ఉండాలని దోర్నాల నుండి 50 కిలో మీటర్ల దూరం పాదయాత్ర చేసి మహాశివుని ఆశీర్వాదాలు తీసుకున్నానని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీదర్‌కు శాలువాతో పూల మాలలుతో ఘనంగా సన్మానించిన తర్వాత తీర్థప్రసాదాలును అందజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం నిర్వహించిన ప్రాణదాత సేవా సమితి సభ్యులు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణానికి చెందిన గౌరు శివరామిరెడ్డి జ్ఞాపకార్థం భార్య రమణమ్మ, కుమారుడు శివ కుమార్ రెడ్డి సహకారంతో గురువారం ప్రాణదాత సేవా సమితి వారి ఆధ్వర్యంలో యాచకులకు, నిస్సహాయకులకు, సాధువులకు, వృద్ధులుకు ఆహారం అందించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ సునీల్, నారాయణ రెడ్డి, లాయర్ సుమంత్, రాజు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి విచ్చేయనున్న ఎంపి రమేష్ నాయుడు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజేపి తరపున అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఘన విజయం సాధించిన సి.ఎం.రమేష్ నాయుడు శుక్రవారం ఆయన స్వగ్రామం పోట్లదుర్తికి విచ్చేస్తున్నారని ఆయన సోదరుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయుడు తెలిపారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పిఎన్ఆర్ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపి రమేష్ నాయుడు నేడు స్వగ్రామానికి గెలుపొందిన తర్వాత తొలిసారి విచ్చేస్తున్నారని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కడప ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడ నుండి చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు, చాపాడు మీదుగా ర్యాలీగా ప్రొద్దుటూరు చేరుకుంటారని, అనంతరం మైదుకూరు రోడ్డు, శివాలయం సర్కిల్, రాజీవ్ సర్కిల్, టిబి రోడ్డు, గాంధీ రోడ్డు మీదుగా స్వగ్రామం పోట్లదుర్తికి చేరుకుంటారని వివరించారు. ఈ ర్యాలీని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర నాయకులు వి.ఎస్. ముక్తియార్ మాట్లాడుతూ రాయలసీమ పారిశ్రామికీకరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని, నేటి ఆయన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇ.వి.సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జంబాపురం రామాంజనే యుల రెడ్డి, నాయకులు నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన సేవలు కోసం అందుబాటులో సచివాలయాలు

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** పంచాయతీలలో సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు పొందవచ్చని రాష్ట్ర తెలుగు యువత నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు సచివాలయాన్ని లాంఛనంగా సాయి వికాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సచివాలయాల ద్వారా మెరుగైన సేవలను పొందవచ్చునని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పట్టణాల్లోకి వెళ్ళకుండా వారి ఉన్న గ్రామాలలోని సచివాలయాలు చక్కటి సేవలను సొంతం చేసుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా రైతులకు, విద్యార్థులకు చక్కటి సేవలను సచివాలయాల ద్వారా పొందవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటి సేవలను ప్రారంభించింది, నారా చంద్రబాబు నాయుడే అని, రానున్న రోజుల్లో సచివాలయాల ద్వారా చక్కటి సేవలను రాష్ట్రంలోని ప్రజలు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కూటమి నాయకులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పొలాల్లో ఉపాధిపథకం క్రిందపండ్ల మొక్కల నిర్వహణ



**(మొదటి పేజీ తరువాయి)**కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎకరాకు ఎన్ని మామిడి చెట్లు వేస్తున్నారని, సబ్సిడీలో మామిడి మొక్కలు అందుతున్నాయా లేదా, కూలీలకు నిర్దిష్ట సమయంలో వేతనాలు బ్యాంకు ఖాతాలలో పడుతున్నాయా లేదా, వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పని వద్ద తాగు నీరు, నీడ, గ్రామం లోని ఏఎన్ఎం సహకారంతో ఓ ఆర్ స్ ప్యాకెట్ లూ, ప్రథమ చికిత్స పెట్టె, వంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీలైనంత ఎక్కువమంది రైతులకు ఈ పథకం చేరేలా చర్యలు తీసుకోవాలని పిడి డ్వామా మద్దిలేటిని ఆదేశించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరారు. అనంతరం బలిజపల్లి గ్రామంలో ఒక మామిడి తోటలోని మామిడి చెట్లకి నీటి సరఫరా కోసం చేపడుతున్న పనులను తనిఖీ చేసి, అక్కడి కూలీలతో మాట్లాడి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో పిడి డ్వామా మద్దిలేటి, డ్వామా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అధిష్టానంపై కదిరి మాజీ మ్మెల్యే సిద్దారెడ్డి ఫైర్...

**(మొదటి పేజీ తరువాయి)**టన్నెల్ పనులను పూర్తి చేయించగలిగామన్నారు. కేవలం 8 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయకపోవడంతో ఎక్కడికక్కడ ఆగిపోయినటువంటి పనులను తన సొంత నిధులతో చాలా వరకు పూర్తి చేసి తలుపుల, నంబుల పూలకుంట మండలాలకు నీటిని అందించామన్నారు. ఈ విధంగా పార్టీ అనేక కార్యక్రమాలతో మంచి చేస్తే పార్టీ మాత్రం తనను అనేక విధాలుగా అవమానించిందని తెలిపారు. 2024 ఎన్నికలకు 2 సంవత్సరాల మునుపే స్థానికంగా అభ్యర్థిని మారుస్తామని అధిష్టానం నిర్ణయించిన ప్రతి పనిని కూడా మనస్ఫూర్తిగా చేశామన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో గల లక్షకు పైగా కుటుంబాలను సందర్శించి 20 మంది శాసనసభ్యులలో ఒకరిగా నిలిచామన్నారు. ఎన్నికల ఆరు మాసాల మునుపు నుండి ప్రోటోకాల్ ను అతిక్రమించి అధికారులకు నేరుగా ఫోన్ చేసి తన ఫోన్ లు ఎత్తవద్దని చెప్పి తనను అవమానపరిచారన్నారు. ఎక్కడో ఉన్న ఒక వ్యక్తిని తీసుకువచ్చి అభ్యర్థిగా నిలబెట్టడమే కాకుండా తాను వేసే ఫ్లెక్సీ నందు నా ఫోటో ఉంటే పదివేలకు పైగా ఓట్లు మైనస్ అవుతాయని చెప్పి నన్ను అవమానించారన్నారు. వీటన్నిటిని ఎన్నికల మునుపు ఏనాడు కూడా ఎక్కడ కూడా నోరు మేదపాటి లేదని, ఆనాడు నేను నోరు విప్పితే పార్టీకి చెడ్డ పేరు వస్తుందన్న ఉద్దేశంతో నోరు మెదపకుండా తనలో తాను భరించానన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి ఏనాడు కూడా తనకు సపోర్ట్ చేయాలని అడిగిన దాఖలాలు లేవన్నారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో కదిరి నియోజకవర్గంలో పర్యటిస్తూ నా నివాసమునకు 50 మీటర్ల దూరంలో వెళ్లిన జగన్మోహన్ రెడ్డి గారు కనీసం తనను పిలిపించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కదిరి నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి వల్లనే ఓట్లు అడగడానికి గ్రామాల్లోకి వెళ్లగలిగారు తప్పితే, నేను అభివృద్ధి చేయక ఉంటే గ్రామాల్లోకి అడుగు పెట్టాలంటే చాట్లుపరకలతో ప్రజలు తిప్పుకొట్టేవారన్నారు. తనను ఎన్ని రకాలుగా అవమానపరిచిన పార్టీని ఏనాడు దుయ్య పట్టలేదన్నారు. మరి ఈనాడు నేను పార్టీని ఓడించానాని, తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏది ఏమైనా కూడా పార్టీ అండతో తాను శాసనసభ్యునిగా ఎన్నుకోబడ్డానని అందుకు జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తనతోపాటు నిలిచిన నాయకులకు కార్య కర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఎందుకు ఓడిపోయినదో ఒకసారి బేరిజు చేసుకొంటే అభ్యర్థి చుట్టూ ఎప్పుడూ ఓడించాలన్న వ్యక్తులు చేరుకొని ఒకరు అభ్యర్థి ఓడిపోతే తనకు ఇంచార్జ్ వస్తుందని, ఒకరు ఎమ్మెల్సీ వస్తుందని, తమ సొంత పంచాయతీలలో 300 నుండి 700 వరకు తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వస్తే వారిని సస్పెండ్ చేయకుండా పార్టీకి విధేయుడుగా ఉన్న నన్ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కదిరి నియోజకవర్గం అభివృద్ధికి అధికారంలో ఉన్న లేకున్నా కూడా స్థానిక అధికారపక్షంతో కలిసి తాను అధికారంలో ఉండి ప్రారంభించిన కార్యక్రమాలను, ప్రారంభానికి నోచుకోనటువంటి కార్యక్రమాలను కూడా పూర్తి చేసేందుకు ఎల్లవేళలా నిలబడతానని తెలిపారు. మీడియా సోదరులు పార్టీ మారే ఆలోచన ఉన్నదన్న ప్రశ్నకు సమానంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి గారి స్పందిస్తూ స్నేహితులతో శ్రేయోభిలాషులతో నాయకులతో కార్యకర్తలతో చర్చించి తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని తెలియజేశారు.

## డయేరియా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**(మొదటి పేజీ తరువాయి)** జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలిసి.. డయేరియా, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య భద్రతపై.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తాజాగా ఖాజీపేట మండలం మిడుతూరులో.. 19 ఏళ్ల యువకుడు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన జిల్లా అధికార యంత్రాంగాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా వైద్యాధికారులు, పబ్లిక్ హెల్త్, పంచాయతీ, మున్సిపల్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామ, పట్టణ స్థాయిలో వైద్యారోగ్య, ప్రజారోగ్య, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది బాధ్యతగా, విధిగా పనిచేస్తేనే.. ప్రజరోగ్య భద్రత సాధ్యం అవుతుందన్నారు. సంబందిత అధికారులు తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజారోగ్య భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై శాఖాపరమైన చర్యలు, సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. ఏఎన్ఎం, ఆశ, సిబ్బందితో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈవోపిఆర్డీ, మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని అన్ని రకాల మంచినీటి పథకాల నిర్వహణలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయించేలా చర్యలను చేపట్టాలి. జిల్లాలో ప్రతి శుక్రవారాన్ని డ్రైడేని పాటించాలన్నారు. షెడ్యూలు ప్రకారం చేపట్టిన చర్యలను బోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఆర్డబ్ల్యూఎస్. శాఖ పరిధిలో సూక్ష్మజీవ కలుషితాల నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్యాధికారులు ఆయా మండలాల్లో ఆరోగ్య పరిరక్షణ, జాగ్రత్తలు పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో కూడా తప్పకుండా రాపిడ్ టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే.. సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉండడంతో ముందస్తుగా డయేరియా నిర్మూలనకు చేపట్టే ప్రికాషన్స్ తోపాటు, సంబంధిత మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఅర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడైనా డయేరియా సంబంధిత కేసులు గుర్తించినట్లయితే.. ఆయా గ్రామాల్లో తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి.. క్లోరినేషన్ చేయించి ఉపయోగించాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచి.. తరచూ శానిటేషన్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రతి గ్రామంలో అన్ని గృహాలలో కుళాయి నీటి సదుపాయం నిర్వహణ పనులను పరిశీలించి.. రాండంగా నీటి పరీక్షించాలన్నారు. ఎక్కడా కూడా పారిశుధ్య లోపం కనిపించకుండా చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో వెంకటపతి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అయిషాన్ బాషా, డీఈవో అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, మైనార్టీ, ఎస్సి కార్పొరేషన్ ఈడి, బీసీ వెల్ఫేర్ అధికారి డా. వి. బ్రహ్మయ్య, డిజేబుల్, మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి కృష్ణ కిశోర్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఇమ్రాన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఆయా మండలాల నుండి మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిసి యువసేన ఆధ్వర్యంలో రక్తదానం



**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** పోరుమామిళ్ల పట్టణంలోని డాక్టర్ ప్రసాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రకాశం జిల్లా గిద్దలూరు కు చెందిన సంధ్య అను మహిళ కు అత్యవసరంగా రక్తం కావలసి ఉండగా పోరుమామిళ్లకి చెందిన డీసీ గోవింద రెడ్డి యువసేన ఆధ్వర్యంలో యువకులు వెంటనే సంతోష్ (నాని) రక్తదానంచేసి మహిళను ఆదుకున్నారు. సంతోష్ ఇప్పటివరకు 10సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా అత్యవసర పరిస్థితులలో మహిళలను ఆదుకొని రక్తదానం చేసిన సంతోష్‌కు, డిసి యువసేన సభ్యులకు , ప్రతినిధులకు మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## పుత్త నరసింహారెడ్డిని కలిసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి



కడప సూర్య వాస్తవం ప్రతినిధి,. కడప నగరం బిల్ టాప్ దగ్గర ఉన్న పుత్త నర్సింహారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో పుత్త నరసింహారెడ్డి కి బొకే శాలువా కప్పి మర్యాదపూర్వంగ కలిసిన రూలర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి మరియు సిబ్బందితో కలవడం జరిగింది.

## మొక్కల పెంపకంతోనే మనుగడ




**అనంతపురం వైద్యం(సూర్య వాస్తవం):** అనంతపురం సర్వజనాస్పత్రి ఆవరణలోని లిసఖి వన్ స్టాప్ సెంటర్‌లి ఆవరణలో అక్కడి ఉద్యోగులు గురువారం మొక్కలు నాటారు. వాతావరణ కాలుష్యం ఎక్కువై ప్రజలు శ్వాసకోశ, ఇతర ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని సఖి సెంటర్ మేనేజర్ శాంతామణి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి పిలుపు మేరకు తాము మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో సఖి ఉద్యోగులు రాజేశ్వరి, శ్రీకళ, మంజుల, దుర్గ, కిరణ్, మీనాక్షి మొదలగు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పోట్లదుర్తికి విచ్చేయనున్న బిజేపి ఎంపి

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): అనకాపల్లి బిజెపి ఎంపీ సి.ఎం.రమేష్ నాయుడు శుక్రవారం ఆయన స్వగ్రామం పోట్లదుర్తికి విచ్చేస్తున్న సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర రావు తెలిపారు. గురువారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ సిఎం రమేష్ నాయుడు భారతీయ జనతా పార్టీ తరఫున ఎంపీగా గెలుపొందిన తర్వాత తొలిసారి తన స్వగ్రామానికి విచ్చేస్తున్నారని, ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 9.30 గంటలకు కడప ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడ నుండి చెన్నూరు, ఖాజీపేట, మైదుకూరు, చాపాడు మీదుగా ర్యాలీగా ప్రొద్దుటూరు చేరుకుంటారని, అనంతరం మైదుకూరు రోడ్డు, శివాలయం సర్కిల్, రాజీవ్ సర్కిల్, టిబి రోడ్డు, గాంధీ రోడ్డు మీదుగా స్వగ్రామం పోట్లదుర్తికి చేరుకుంటారని వివరించారు. ఈ ర్యాలీని బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# మైనార్టీ నిధులను గోల్‌మాల్ చేసిన వారిని అరెస్టు చేయాలి

**కడప సూర్య వాస్తవం:** కడప మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత ఆరిఫుల్లా డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలొ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 15,931 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే మైనార్టీలకు 11,324 కోట్ల రూపాయల నీధులను ఖర్చు చేసినట్లు చూపించిందన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడే కాని రాష్ట్రంలో ఉండే మైనార్టీలకు కోసం నిధులను ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదనని ఆరోపించారు. రాష్ట్రంలో మైనార్టీలకు మెడికల్ క్యాంపుల కొసం100 కోట్లు రూపాయలు, యువత స్కిల్ డేవలప్మెంట్ కోర్సు కోసం 400 కొట్లు రూపాయలు ఖర్చు చెసినట్లు వైసీపీ ప్రభుత్వం చూపించదన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు సిఐడి విచారణ చేసి నిదులను స్వాదినం చేసుకుని, దోషులను అరెస్ట్ అరెస్ట్ చేయాలన్నారు. రాష్ట్రంలో వాక్ఫ బోర్డు ఆస్తులను జగన్మోహన్ రెడ్డి దారదత్తం చేశారని, సియం చంద్రబాబు నాయుడు వాక్ఫ బోర్డు ఆస్తులను స్వాదినం చేసుకోవాలన్నారు...ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు అబ్దుల్,టిడిపి నాయకుడు శామీర్



బాషా పాల్గొన్నారు.

# గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టండి

**-జిల్లా ఎస్పీ గౌతమిసాలి**

**- భక్తులకు అసౌకర్యం కల్గకుండా చేపట్టనున్న పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష**

**- గూగూడులో భక్తుల తాకిడి అధికంగా ఉండనున్న ప్రదేశాలలో కలియ తిరిగి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** నార్పల మండలం గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. ఈనెల 7 వ తేదీ నుండీ ప్రారంభమై ఈనెల 19 వరకు గూగూడు కుళ్లాయస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా మరియు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ గురువారం నాడు గూగూడు గ్రామాన్ని సందర్శించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా పెద్ద సరిగెత్తి, జలధి కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున గూగూడుకు తరలి వచ్చే అవకాశమున్నందున అందుకు తగ్గట్టుగానే భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముందుగా... గూగూడులో వెలసిన శ్రీ కుళ్లాయస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం.... ఆలయాల పరిసరాలను, అగ్నిగుండం, పికెట్లు,



బందోబస్తు పాయింట్లు, గ్రామంలోని రహదారులు, పార్కింగు స్థలాలను పరిశీలించారు. గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమన్నారు. స్థానిక పోలీసులతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండీ ఏ.ఆర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బందిని ఇక్కడి విధుల్లో ఉంచుతామన్నారు. గూగూడులో 25 సిసిటీవీలు పని చేస్తున్నాయి. వీటిని అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు చేయడం మరియు అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా... భక్తులకు అసౌకర్యం కల్గకుండా ప్రత్యేక బృందాలు రంగంలో ఉంటాయన్నారు. మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా 24/7 విధుల్లో ఉండేలా మహిళా సిబ్బందిని కేటాయించామన్నారు. పిక్ ప్యాకెటింగ్ , దొంగతనాలు, తదితర నేరాలు జరుగకుండా క్రైం పార్టీలను రంగంలోకి దింపుతామన్నారు. గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, నార్పల ఎస్సై రాజశేఖర్ రెడ్డి, తదితరులు వెళ్లారు.

## శాంతిని మరియు న్యాయం కొరకు పాటుపడేందుకు యంపీజే ఆవిర్భావం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** రాష్ట్రంలో శాంతిని మరియు న్యాయం కొరకు పాటుపడెందుకు యంపీజే ఆవిర్భావించిందని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం తెలిపారు. గురువారం పట్టణంలోని జిన్నా రోడ్డు లో ఉన్న స్థానిక యంపీజే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం యంపీజే సుప్రీం కౌన్సిల్ మెంబెర్ హుస్సేన్ అహ్మద్ ఆధ్వర్యంలో పట్టణ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిని మరియు న్యాయం కొరకు పాటుపడెందుకు యంపీజే స్థాపించబడిందని, యంపీజే ఆశయాల కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేసే వారధిగా ఎంపీజే పనిచేస్తుందని వివరించారు. ఈనెల జూన్ 15 నుండి జూలై 15 వరకు జరుగు విద్యా జాగృతి ఉద్యమంలో విద్యారంగంలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో సందర్శించి ఆ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఎంపిజే ఉద్యమం చేపట్టిందని అందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని సూచించారు. బడుగు, బలహీన, పీడితులకు అండగా ఉంటూ అందరి హక్కులను కాపాడే విధంగా ఎంపీజే పనిచేస్తుందని కార్యకర్తలందరూ ముందుండి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం ఎంపీజే పట్టణ శాఖ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షుడిగా షేక్ హుస్సేన్ బాష, ప్రధాన కార్యదర్శిగా షేక్ మొహమ్మద్ రఫీఖ్, కోశాధికారిగా ఇస్మాయిల్ , ఉపాధ్యక్షుడు మొహమ్మద్ నజీర్, సహాయ కార్యదర్శి అబ్దుల్ గని , మీడియా కార్యదర్శి అస్లాం , సయ్యద్, ఇబ్రహీం,కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కడప జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, జమాఅతేఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు షఫీ ఉల్లా మరియు యంపీజే కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద భాదితునికి ఆర్థిక సహాయం



**నార్పల సూర్య వాస్తవం:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రుడి కి శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శివకృష్ణ ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. గతనెల 9న నార్పల ఉన్నత పాఠశాల వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నార్పల గ్రామానికి చెందిన ధనుంజయకి కాలు విరగడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బొందలవాడ శివకృష్ణచౌదరి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన మానవత్వంతో స్పందించి గురువారం ట్రస్ట్ బృందం ద్వారా క్షతగాత్రునికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన ఎస్ఆర్ఆర్ కండ్రిగ హైస్కూల్ విద్యార్థి



**పాలసముద్రం సూర్య వాస్తవం:** మండలంలో కృష్ణజిమ్మాపురం పంచాయతీ ఎస్ఆర్ఆర్ కండ్రిగ జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదివి,2023-2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించిన ఎన్.అశ్విత విద్యార్థికి ట్రిబుల్ ఐటీలో స్థానం దక్కిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రఘు తెలియజేశారు.పదో తరగతిలో 567 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం పొంది కడప జిల్లాలో ఆర్కే వల్లి ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించారన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఏలుమలై,గోవర్ధనం,భూపతి, రమేష్ బాబు,అభినందనలు తెలిపారు.విద్యపరంగా భవిష్యత్ లో ఎలాంటి అవసరం ఉన్నా తాము అండగా ఉంటామని విద్యార్థి ఎన్.అశ్వితకు ప్రధానోపాధ్యాయుడు రఘు భరోసానిచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## 13వ వార్డు సమస్యలు పరిష్కరించండి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** 13వ వార్డు సమస్యలు పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష కమిషనర్ రఘునాథరెడ్డిని కోరారు. గురువారం మునిసిపల్ పరిధిలోని 13వ వార్డులో కమిషనర్, కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా పర్యటించారు. 13వ వార్డు పరిధిలోని శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డు, శ్రీనినివాస్ నగర్ మరియు సున్నంబట్టి వీధుల్లో పర్యటించి అక్కడి పారిశుధ్య సమస్యల గురించి కమిషనర్ కి వివరించారు. వాటిని పరిష్కరించాలని కోరారు కౌన్సిలర్. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తక్షణమే అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న సున్నంబట్టి వీధిలో గల ప్రధాన కాలువ సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా కోరారు.

## ఆదర్శ పాఠశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి..!

**దువ్వూరు, సూర్య వాస్తవం:** దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలోని ఆదర్శ పాఠశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ నాయకులు నాగరాజు, జగదీష్ లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జగదీష్ మాట్లాడుతూ దువ్వూరు మండలం గుడిపాడు లో ఉన్న ఆదర్శ పాఠశాల యజమాన్యం కు 10 వ తరగతికి గుర్తింపు లేకపోయినా గత ఆరు సంవత్సరాల నుండి 10వ తరగతి వరకు గుర్తింపు ఉంది అని తల్లిదండ్రులను మోసం చేస్తూ విద్యార్థులను చేర్చుకొని వేరే స్కూల్లో 10వ తరగతి అడ్మిషన్లను చేర్పించి ఆదర్శ స్కూల్ పేరు మీద మార్కులు వచ్చాయని ప్రచారం చేస్తున్న యాజమాన్యం పైన వెంటనే చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆదర్శ పాఠశాల రేకుల షెడ్డులో తరగతులు నిర్వహించబడుతున్నాయని, ఆట స్థలం కూడా లేదన్నారు .స్కూలుకు ఎదురుగా బావి ఉంది ఏలాంటి రక్షణ చర్యలు కూడా స్కూల్ యాజమాన్యం తీసుకోలేదన్నారు. స్కూల్లో క్వాలిఫైడ్ టీచర్లు కానీ వారితో చదువు చెప్పించడం జరుగుతుంది , ఆదర్శ పాఠశాలలో సరైన మౌలిక వసతులు కూడా లేకుండా నిర్వహిస్తున్న స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి,పదవ తరగతిలో తమ స్కూల్ పేరు మీద మంచి ఫలితాలు వచ్చాయని ప్రచారం చేస్తున్నారు దీని ఇలాంటి అక్రమంగా అన్యాయంగా గుర్తింపు లేకపోయినా నడుపుతున్న యజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుకుంటున్నాం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అడ్మిషన్లు చేసుకుంటూ అధికారులను సైతం మోసం చేస్తున్న యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి ఆదర్శ పాఠశాల యాజమాన్యం 1998 డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం పొంది ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ గా కరపత్రాలలో ముద్రించి వాటిని ప్రచారం చేసుకుంటూ ఉన్నారు. ఇటువంటి ఉపాధ్యాయుడిపైన అధికారుల సమగ్ర విచారణ జరిపి అతని విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అదేవిధంగా ఆదర్శ పాఠశాలకు 8వ తరగతి 9వ తరగతి రెన్యువల్స్ కాకపోయినప్పటికీ విద్యార్థులను చేర్చుకొని వారిని కూడా మోసం చేస్తున్న యాజమాన్యం పైన తక్షణమే చర్యలు తీసుకోవాలి లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# చెన్నూరు సామాజిక ఆరోగ్యకేంద్రంపై మంత్రికి ఫిర్యాదు



**చెన్నూరు, సూర్య వాస్తవం:** చెన్నూరు చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్ సి) నూతన భవన నిర్మాణాలకు గత ప్రభుత్వంలో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ భవన నిర్మాణ పనులలో ఎక్కడ కూడా నాణ్యత కనిపించడం లేదని దీనిపై సమగ్ర విచారణ జరిపించి అవకతవకలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ కు ఫిర్యాదు చేసినట్లు మండల బిజెపి అధ్యక్షుడు గాడిభాస్కర్ గురువారం విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల నూతన భవనం గత ప్రభుత్వంలో మంజూరు కాగా ఇందుకు నాలుగు కోట్ల 50లక్షలు ఖర్చుతో భవన నిర్మాణ పనులు చేపట్టారని తెలిపారు, భవన నిర్మాణ పనులు గత నాలుగు సంవత్సరాలుగా చేపడుతున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తికాలేదుని ఆయన అన్నారు, ప్రస్తుతం సామాజిక ఆరోగ్య కేంద్రం రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్లో అరకొర వసతుల మధ్య నడుస్తునపాటికి, ప్రతిరోజు వందల సంఖ్యలో రోగులు వస్తుండడంతో వైద్య సేవలకు ఇబ్బందికరంగా మారడంతో అటు రోగులు, ఇటు వైద్యులు కూడా ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదన్నారు, దీంతో అరకొర వసతులతోనే వారు కాలం నెట్టుకొస్తున్నారని అయినప్పటికీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయకుండా కాంట్రాక్టర్లు నత్త నడకన పనులు కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు, అలాగే భవన నిర్మాణ పనులలో నాణ్యత కూడా కొరవడిందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయనం మంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు, వైద్య సిబ్బంది, మందుల కొరత లేకపోయినప్పటికీ బాగున్నావా వసతి లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) కి సంబంధించి స్థల సేకరణ ఇంతవరకు చేపట్టలేదని, మండలానికి రెండు పీహెచ్సీ సెంటర్లు అవసరమైన ప్పటికీ ఇప్పటికి కూడా అధికారులు పీహెచ్సీ సంబంధించి స్థల సేకరణ చేయకపోవడం బాధాకరమని తెలిపారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కొండపేట గ్రామంలో ఏర్పాటు చేసినట్లయితే కొండ పేట,కనుపర్తి,బలిసింగాయపల్లి, దౌలతాపురం, ఎస్టీ రామాపురం, కైలాసగిరి ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు, సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు పూర్తి చేసి మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన మంత్రికి విన్నవించుకున్నట్లు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి



**రాజంపేట సూర్య వాస్తవం :** మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను ప్రభుత్వ సూచన మేరకు విధిగా ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు తెలిపారు. గురువారం ఆయన ప్రదాన ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అక్కడ ఆయన సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయించారు. తదనంతరం ఆసుపత్రి లోని రోగులకు అందే వైద్యం గురించి ఆరా తీశారు. డయాలసిస్ కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్యం గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం, అర్బన్ పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయా లను సందర్శించారు.

**రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన యల్లటూరు**

11 గంటల సమయం దాటినప్పటికీ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడున్న ఒకరిద్దరు సిబ్బంది కూడా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహించి ప్రభుత్వం మారిందని, ఇకనైనా తీరు మార్చుకొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. తీరులో మార్పు రాకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు మన్నూరులోని యల్లటూరు భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక మాసంలో సాధించిన విజయాల గురించి ప్రశంసించారు. గత ప్రభుత్వంలో స్థానిక నేతలు ఇసుక దోపిడీకి పాల్పడి అన్ని రంగాల ప్రజలను అవస్థలకు గురి చేశారని, పేదలకు సెంటు భూమి కూడా లేకుండా భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తాము ఎన్డీఏ ప్రభుత్వంలో గత నాయకులు దోచుకున్న భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంచి పెడతామని అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను కూడా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, కడిమెళ్ల శ్రీనివాస రాజు, షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్, కొమ్మినేని శివకుమార్, శ్రీను, భాస్కర్, ఏనుగుల మల్లిఖార్జున, గాజుల మల్లిఖార్జున, ముత్యాల చలపతి, కంబాయి గారి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర, మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య, మన్నేరు నాగ నరసింహులు, నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణను పాటించాలి

**- మెడికల్ ఆఫీసర్ మోహన్ కృష్ణ**



**పాలసముద్రం సూర్య వాస్తవం:** జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెడికల్ ఆఫీసర్ మోహన్ కృష్ణ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గుండుబావి దగ్గరకు ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ చిన్నకుటంబం చింతలేకుండా ఉంటుందన్నారు. కుటుంబ నియంత్రణ పాటిస్తే పేదరిక నిర్మూలనకు తోడ్పడుతుందన్నారు. ఈ పద్ధతినే కాకుండా ఆడవాళ్లకు ఐయూడీ, ఓరల్‌పిల్స్, అంతర ఇంజెక్షన్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ హెల్త్ ఆఫీసర్ జ్ఞాన శేఖర్, ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మురళి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుకపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది



**సూర్య వాస్తవం వీరబల్లి:**తెలుగుదేశం ప్రభుత్వం అందరికీ ఆమోదయోగ్యంగా ఇసుకను ఉచితంగా సరఫరా చేసి నిర్మాణ రంగానికి వెన్నుదన్నుగా నిలవాలని నిర్ణయించడం వైసిపి జీర్ణించుకోలేకపోతుందని వీరబల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు విమర్శించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుకను వ్యాపారంగా మార్చి మరోవైపు అక్రమంగా తరలించి వేలాది కోట్ల రూపాయలను వైసిపి పెద్దలు స్వాహా చేసారు అని ఆరోపించారు. ఇసుక నుంచి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఆశించకుండా కేవలం వినియోగదారులకు స్థానికంగా కూలీలకు నామమాత్రపు రుసుము చెల్లించేలా నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం ట్రాక్టర్ ఇసుక కె 6000 రూపాయలకు పైగా దోపిడీ చేశారన్నారు . ఇసుక సరఫరా లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి ఆదాయాన్ని ఆశించకుండా సరఫరా చేసి నిర్మాణ రంగానికి తోడ్పాటు నందిస్తుంటే వైసిపి మూకలకు నిద్ర పట్టడం లేదన్నారు. ఇప్పటికీ వైసిపి నాయకులు వాస్తవాలను గ్రహించలేక వారి అనుకూల మీడియాలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని ప్రజలు హర్షించరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల సీనియర్ నాయకులు వై సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వై ఆంజనేయులు రెడ్డి, శైలేశ్వర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పవన్ కళ్యాణ్, సందీప్ కుమార్ రెడ్డి, వినయ్, రమణ, మహమ్మద్ రఫీ, గంగయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట నూతన కమిటీ ప్రమాణ స్వీకారం




రాజంపేట టౌన్ సూర్య వాస్తవం : రాజంపేటలోని ఎస్ ఎస్ గార్డెన్స్‌లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట 2024 25 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఎన్నుకోబడిన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా రంగరాజు నరసింహరాజు కార్యదర్శిగా పిడికిటి నాగేశ్వరరావు కోశాధికారిగా నరసింహ వారు కమిటీని ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లయన్స్ జిల్లా గవర్నర్లైన భయ్యా రవికుమార్ గారు చిన్నపరెడ్డి గారు చంద్రప్రకాష్ గారు వేరు నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించి వారి యొక్క బాధ్యతల గురించి వివరించడం జరిగింది అనంతరం లయన్స్ క్లబ్ గత అనేక సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా ప్రతినిత్యం ఎక్కడో చోట 24 గంటలు 365 రోజులు ప్రజలకు సేవ చేస్తున్న గొప్ప సేవా సంస్థ అని అన్నారు అటువంటి సంస్థలో మీరందరూ భాగస్వాములై ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషమని వారన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు పిడికిటి నాగేశ్వరరావు టి లక్ష్మీనారాయణ షేక్ అబ్దుల్లా డాక్టర్ బాలరాజు డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ విజయకుమార్ వై నరసింహ రాజు రీజన్ చైర్మన్ సంభావ వెంకటరమణ రామచంద్ర రాజు విజయ్ కుమార్ రాజు నాసరుద్దీన్ విశ్వనాథరెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధిక జనాభా- దేశ అభివృద్ధికి అవరోధం

**దువ్వూరు, సూర్య వాస్తవం :**అధిక జనాభా దేశాభివృద్ధికి అవసరం అని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలతలు పేర్కొన్నారు. గురువారము మండల కేంద్రమైన దువ్వూరులోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ జనాభా దినోత్సవం దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ అధిక జనాభా వలన దేశ అభివృద్ధి కుంటుబడునని, జనాభాకు తగినటువంటి వనరులు లేక ఇబ్బంది పడవలసినది అని పేర్కొనడమైనది, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఒకరు లేక ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పద్ధతులు పాటించి బిడ్డకు బిడ్డకు ఎడమపాటిస్తూ తాత్కాలిక గర్భనిరోదిక పద్ధతులైన కండోమ్ లు, అంతర ఇంజక్షన్లు, గర్భ నిరోధక మాత్రలు, ఐయుసిడి తదితర వాటిని పాటించాలని తెలిపారు. కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు అవలంబించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదనితెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, ఒకరైతే ముద్దు ఇద్దరు అయితే హద్దు అన్ని పురవీధులలో ర్యాలీ చేయడమైనది, ఈ కార్యక్రమములో మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజ గోపాల్, సువర్ణ,మరియు ఆశ కార్యకర్తలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.




# మామిడిలో సమగ్ర సస్రక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు

## - ఉద్యానవన శాఖ అధికారి నాగమణి



**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం:**మామిడిలో సమగ్ర సక్షరక్షణ చర్యలు చేపడితే మంచి దిగబడులు పొందవచ్చునని ఉద్యానవన శాఖ అధికారి నాగమణి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొనంపేట, బి.ఎర్రగుడి గ్రామాల రైతులకు మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరించవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మామిడి లో కాయలు కోసినప్పటి నుండి తగు జాగ్రత్తలను పాటించినట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కాయలు కోసిన తర్వాత 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచంచారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రష్మి , గాలి లోపలికి ప్రసరించెల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల , చీడపీడలు ఆశించిన కొమ్మలు, తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి మరియు చెట్లు పూర్తిగా తడిచెల 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి అని దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి తేమ శాతం పెంచడం జరుగుతుంది అని మరియు కలుపుని నివారించుకోవచ్చన్నారు. 10 సంవత్సారాలు పైబడిన చెట్లకు వర్షాధారం తోటల్లో ప్రతి చెట్టుకు 2 కిలోల యూరియా,5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేసి పిసికారి చేయాలన్నారు. నీటి వసతి కల్గిన తోటల్లో 1 కిలో యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ చొప్పున వేసుకొవాలి అన్నారు. పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు మిగతా 1 కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలని సూచించారు. ఎరువులను చెట్లకు 4-5 అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి అని తెలిపారు. జులై లో పచ్చిరొట్టే పైర్లయిన జనుము, జిలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు వేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది హరిత, ఓం సుధా మరియు రైతులు పాల్గొన్నారు.

# గూగూడు కుల్లాయ స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు

**గుంతకల్లు సూర్య వాస్తవం:** నార్పల మండలంలోని గూగూడు కుల్లయ స్వామిని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కుటుంబసభ్యులతో కలసిదర్శించుకున్నారు. గూ గూడు జంట దేవాలయంలోని కుళ్ళయ స్వామి,ఆంజనేయ స్వామి దేవుళ్ళను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కు ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గుమ్మలూరు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో పై నమ్మకాన్ని గురించి ఓటు వేసిన ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు ఎందుకంటే గతంలో ఎవరెన్ని మాయమాటలు మాపై. ఆలోచన చేసి ఉన్న కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఉండాలని స్వామివారికి మొక్కుకున్నారు. అనంతరం.నార్పల టిడిపి నాయకులుఆకుల ప్రసాద్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి శాలువాతో



సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని సాకేతపురం శోభ,ఆలయ అర్చకులు హుసేనప్ప, షాకీర్, ఈషా, టిడిపి నాయకులు గుమ్మానూరు ఈశ్వర్,ఆకుల అనిల్,తేజ,ప్రసాద్, ఆలమూరు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:**బంగారుపాళ్యం మండలంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక బంగారుపాళ్యం సిహెచ్సి నందు మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్ చంగల్ రాయల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఒక్కరు ముద్దు ఇద్దరు హద్దు ఆపై వద్దు చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అను నినాదాలు చేసి జనాభా నియంత్రణ గూర్చి వివరంగా తెలిపారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో జంబోనియా చేప పిల్లలు ముంగరమడుగు చెరువు నీటిలో తగ్గు వారి పల్లె కుంట నీటిలో వేయడం జరిగింది. ఈ చేప పిల్లలు దోమ లారాగిలను మింగి దోమల పెరుగుదలను అరికట్టుతాయని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లోహిత్ చంగల్ రాయన్, డాక్టర్ రమేష్, ఎం పి హెచ్ ఈ ఓ రమేష్ బాబు, హెూమియో వైద్యాధికారి సెల్వరాజ్, హెల్త్ సూపర్వైజర్లు అముద, వైయస్ హరికృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ఎన్ శరత్, ఏఎన్ఎం లు, ఎమ్మెల్ హెచ్ పి, సిహెచ్ వో లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# చిన్న కుటుంబం చింత లేని కుటుంబం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** చిన్న కుటుంబం చింతలు లేకుండా వుంటుందని శ్రీరాములపేట పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ అన్నారు. గురువారం ప్రపంచ జనాభ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీరాములపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో మాట్లాడుతు ప్రస్తుతం మన దేశంలో జనాభా బాగా పెరుగుతుందని, జనాభా పెరుగుదల ను నియత్రించాలంటే ఒకరు లేదా ఇద్దరు హద్దు అని, బాల్య వివాహాలు చెయ్యద్దని, సరైన వయస్సులోనే వివాహం చెయ్యాలని, తల్లి బిడ్డ ఆరోగ్యం కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డ బిడ్డకు అంతరం వుండాలని, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని, చిన్న కుటుంబం చింతలు లేకుండా వుంటుందని కావున ప్రజలందరూ జనాభా నియంత్రణకు తోడ్పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఏ యన్ ఎం మరియు ఆశ లు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌కు స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**చెన్నూరు సూర్య వాస్తవం :** మండలంలోని ముండ్లపల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ముండ్లపల్లె గ్రామ పొలాల్లో ట్రాన్స్కో అధికారులు, రెవిన్యూ అధికారులు గురువారం పర్యటించి ముండ్లపల్లె గ్రామానికి చెందిన యువకుడు యామాల మణికంఠ ఉచితంగా ఇచ్చిన పొలాన్ని వారు పరిశీలించారు, దాదాపు 50 సెంట్లు స్థలాన్ని యామాల మణికంఠ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు నిమిత్తం గ్రామ పంచాయతీ అభివృద్ధి నీ ఆకాంక్షిస్తూ తన స్థలాన్ని విద్యుత్ ట్రాన్స్కో అధికారులకు అప్పగించారు, ఇందువల్ల రామనపల్లె, ముండ్లపల్లె పంచాయతీల కాకుండా చుట్టుపక్కల గ్రామాలన్నిటికీ విద్యుత్ సౌకర్యం ఏర్పడ నుంది, ఈ స్థలాన్ని ట్రాన్స్కో, రెవిన్యూ అధికారులు సర్వే చేసి సబ్ స్టేషన్ ఏర్పాటుకు ఎంతైతే స్థలం అవసరం అవుతుందో ఆ మేరకు రెవిన్యూ అధికారులు కొలతలు వేసి ట్రాన్స్కో అధికారులకు వివరించారు, చాలా ఏండ్లుగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి తీవ్ర జాప్యం జరిగింది, కాగా గతంలో రామనపల్లె గ్రామ పొలంలో ట్రాన్స్కో అధికారులు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు నిమిత్తం స్థలాన్ని పరిశీలించగా ఆ స్థలం తమకు చెందినదని కొంతమంది ఆ స్థలంపై కోర్టును ఆశ్రయించడం జరిగింది, దీంతో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు సంకల్పానికి బ్రేక్ పడినట్లు అయింది, చాలా ఏండ్ల అనంతరం ముండ్లపల్లి గ్రామానికి చెందిన యమాల మణికంఠ తన స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్ కు ఉచితంగా ఇచ్చేందుకు ముందుకు రావడంతో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు అధికారుల స్థల పరిశీలన జరిపి స్థలం ఆమోద్య యోగ్యంగా ఉన్నట్లు అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో వీఆర్వో సుధీర్, గ్రామ పెద్దలు తాడికోట్ల వెంకటసుబ్బారెడ్డి( బుజ్జన్న) అల్లుడు రాజశేఖర్ రెడ్డి, యమాల మణికంఠ,లైన్ మెన్ దొర బాబు లు పాల్గొన్నారు.

## భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా ప్రాంక్ వీడియోలు తీయడం హేయ మైన చర్య : టిటిడి

**తిరుమల సూర్య వాస్తవం:** తిరుమల శ్రీవారి సర్వదర్శనం క్యూ లైన్ లో దర్శనానికి వెళ్తూ కొందరు తమిళ యూట్యూబర్లు భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా తీసిన ప్రాంక్ వీడియో హేయ మైన చర్య అని టీటీడీ తీవ్రంగా ఖండించింది.వివరాల లోకి వెళ్తే నారాయణగిరి షెడ్స్ లోని క్యూ లో వెళ్తూ మరో కంపార్టుమెంట్ తాళాలు తీసే ఉద్యోగిలా కొందరు యూట్యూబర్లు ఒక ప్రాంక్ వీడియో ని రూపొందించగా, కంపార్ట్మెంట్ లో నిరీక్షిస్తున్న భక్తులు ఆ తాళాలు తీసే వ్యక్తిని టీటీడీ ఉద్యోగిగా భావించి ఒక్కసారిగా పైకి లేవగానే వెంటనే కంపార్టుమెంట్ నుంచి వెకిలిగా నవ్వుతూ పరుగులు పెట్టే ఆ యూట్యూబర్ వీడియో సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా తమిళనాట వైరల్ అయ్యింది.సాధారణంగా నారాయణగిరి షెడ్స్ దాటి వైకుంఠం క్యూ కాంప్లెక్సు ప్రవేశించక ముందే భక్తులనుండి మొబైల్స్ డిపాజిట్ చేయడం జరుగుతుంది. నిత్యం భక్తుల గోవింద నామాలతో మారుమ్రోగే తిరుమల కంపార్ట్మెంట్లలో, వారి మధ్యనే ఉండి ఒకరిద్దరు ఆకతాయిలు చేసిన ఈ వికృత చేష్టలతో భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయి. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టీటీడీ హెచ్చరించింది.

## మొక్కలు నాటు కార్యక్రమంలో గుత్తి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ..

గుత్తి( సూర్య వాస్తవం)మండలం పరిధిలో రాజాపురం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు వైద్యం చేయాలంటే హెల్త్ కార్యాలయంలో ఒకే మంచం ఉండడం వల్ల చాలా ఇబ్బంది పడటంతో విషయం తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ పాఠశాలలకు సందర్శించి విద్యార్థులతో మమేకమై చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ విద్యార్థులతో కలిసి చెట్లను నాటు కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా పాఠశాల సిబ్బందితో కలిసి హెల్త్ కార్యాలయంలో నాలుగు మంచాలు పాఠశాలకు అందించారు.అదేవిధంగా మీరు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు .అదేవిధంగా మీకు ఏ సహాయం కావాలన్నా గుమ్మనూరు కుటుంబం ఎప్పుడు అందుబాటులో ఉంటుంది.అనంతరం మీకు ఏ కష్టం వచ్చినా గుమ్మనూరు నారాయణ అండగా తోడుగా ఎల్లవేళలా ఉంటానని కొండంత భరోసా ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనకు జనాభా నియంత్రణ కీలకం

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**అన్నమయ్య సూర్య వాస్తవం:** జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, పేదరిక నిర్మూలనకు జనాభా నియంత్రణ కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా, గురువారం ఉదయం రాయచోటి ప్రాంతీయ వైద్యశాల నందు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ మరియు విద్యాశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అధిక జనాభా వల్ల వచ్చే సమస్యలు, చిన్న కుటుంబాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ జనాభా దాదాపు 800 కోట్లు, భారత దేశ జనాభా దాదాపు 144 కోట్లు, ఆంధ్రప్రదేశ్ జనాభా 5 కోట్లకు పైగా ఉందని, ఈ సందర్భంగా తెలిపారు. జనాభా పెరుగుదల వల్ల నిరుద్యోగం మరియు ద్రవయోల్బణం పెరిగి పేదరికం పెరగడానికి అవకాశం ఉందన్నారు. జనాభా పెరుగుదలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, వారి సమీప బంధువులకు, స్నేహితులకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ఆడపిల్లలు మరియు మహిళలు జనాభా పెరుగుదలపై అవగాహన పెంచుకోవాలని, ఆడపిల్లల వివాహానికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండేలా చూసుకోవాలన్నారు.



జనాభా నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ మంచి పురోగతి సాధించిందని, సంతాన ఉత్పత్తి రేటును 1.6 కు తగ్గించగలిగిందన్నారు. దీనిని ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, “అధిక జనాభా దేశానికి భారం”, “బిడ్డకు బిడ్డకు ఏడం తల్లి బిడ్డకు వరం”, “కుటుంబ నియంత్రణ పాటిద్దాం పేదరికాన్ని దూరం చేద్దాం”, “చిన్న కుటుంబం ఆనందానికి మూలం” వంటి నినాదాలతో ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ మహమ్మద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య, డిసిహెచ్ఎ్ డేవిడ్ సుకుమార్, రాయచోటి ప్రాంతీయ వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బయనపల్లి సునీల్ మృతి

**ఖాజీపేట సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన ఖాజీపేటలోని మిడుతూరు గ్రామంకు చెందిన బయనపల్లి.సునీల్ 19 గత వారం రోజుల నుండి వాంతులు విరేచనాలతో బాధపడుతున్నాడు బుధవారం రోజున రాత్రి ఎక్కువ కావడంతో సునీల్ ను ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు అక్కడ డాక్టర్లు సరైన వైద్యం అందించక పోవడంతో కడప పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి సునీల్ ను తరలించారు వాంతులు విరేచనాలు తగ్గకపోవడంతో సునీల్ మృతి చెందాడని బంధువులు తెలిపారు వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి నీటి నమూనా పరీక్షకు పంపించామన్నారు దానికి సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలపాలని గ్రామస్తులు వాపోయారు విషయాన్ని తెలుసుకున్న కడప డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ నాగరాజు గ్రామములో ప్రకటించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు సీజనల్





వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తినే ఆహారము మరియు త్రాగునీరు పట్ల శ్రద్ధ వహించాలని గ్రామ ప్రజలకు ఆయన సూచించారు వాంతులు విరోచనాలు గ్రామంలో ఉన్నాయని తెలుసుకొని బాధితులకు ప్రత్యేక వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు చేతికి అంది వచ్చి నా కొడుకు మరణించడంతో ఆ కుటుంబం తల్ల ఢిల్లీ పోయింది సునీల్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి వైద్య బృందం గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రెవిన్యూ అధికారులపై జనసేన నాయకుల ఆగ్రహం

**రాజంపేట సూర్య వాస్తవం టౌన్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం ఉదయం పదకొండు గంటల సమయం దాటినప్పటికీ రాజంపేట తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ప్రభుత్వ కార్యాలయాలకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను స్వయంగా ఆయనే అందజేయడానికి వెళ్ళినప్పుడు సమయంలో అక్కడున్నటువంటి మిగిలిన సిబ్బంది కూడా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహించి ప్రభుత్వం మారిందని ఇకపై మీ తీరు మార్చుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పలికారు. తీరులో మార్పు రాకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్,కడిమెళ్ల శ్రీనివాస రాజు,షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి,పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్ ,కొమ్మినేని శివకుమార్, శ్రీను ,భాస్కర్ ,ఏనుగుల మల్లికార్జున, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి ,కంబాయి గారి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర ,మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య ,మన్నేరు నాగ నరసింహులు,నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.




## గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందించండి

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** స్థానిక జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని అన్నమయ్య జిల్లా ఐసిడిఎస్ పిడి శశికళ అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో కోడూరు సి డి పి ఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు మండలాలకు చెందిన ఐసిడిఎస్ అంగన్వాడి వర్కర్లు, సూపర్వైజర్లు కు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 లోపు 21 లోపు ఉన్న యువతి యువకులకు వివాహాలు చేయకూడదని దీనిపై చట్టాలు కఠినంగా ఉన్నాయని, ముఖ్యంగా అంగన్వాడి వర్కర్లు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు నిర్వహిస్తామని, అందులో సంబంధిత అంగన్వాడీ సిబ్బంది హాజరు పట్టిక, గర్భవతులకు పోషణ ఆహారం తదితర వాటిని జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె సూచించారు. కోడూరు చిట్వేలి ఓబులవారిపల్లె మూడు మండలాల్లో త్వరలోనే అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తున్నామని విధుల పట్ల బాధ్యతగా ఉండాలని లేనిపక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఒక చెట్టును నాటండి.. అది పెరిగే వరకు సంరక్షించండి : డిఎఫ్ఓ వినీత్ కుమార్



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :**ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటాలని, అది పెరిగే వరకు సంరక్షించాలని జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం మరియు తలి పేరు మీద ఒక చెట్టు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని పంపనూరు నగరవనంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని, మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అంతేకాకుండా అనంతపురం, గుత్తి రేంజ్ లో పలు చోట్ల అటవీశాఖ అధికారులు చెట్లు నాటించారు.

## బొలెరో వాహనం బోల్తా - రూ 60 వేలు రూపాయలు టమోటా నష్టం.



**చౌడేపల్లి సూర్య వాస్తవం:** బొలెరో వాహనం బోల్తా పడి రూ 60వేలు టమోటా నష్టం జరిగిన సంఘటన గురువారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని ఆమిని గుంట పంచాయతీ బూరగపల్లి కి చెందిన హనుమంతు అనే రైతు తన టమోటాలు తీసుకుని పలమనేరు మార్కెట్ కు బొలెరో వాహనంలో బయలుదేరాడు. మార్గమధ్యంలోని ఆమెనిగుంట వద్దకు రాగానే వాహనానికి వెనుక వైపు ఉన్న యాక్సిల్ తొలగి పోయింది దీంతో వాహనం బోల్తా పడింది. నిత్యం జనంతో రద్దీగా ఉన్న ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. అయితే దాదాపు 80 టమోటా బాక్సులు ధ్వంసమై రూ 60,000 వరకు నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు.

## కష్టపడిన వారికి న్యాయం జరిగింది

**- గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనురు జయరాం.**

**పామిడి సూర్య వాస్తవం: పార్టీ** గెలిచిన తర్వాత కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తారా లేదా అని కార్యకర్తలు అనుమానాలు ఉండేవి ఎందుకంటే ఈ మధ్యకాలంలో కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికే పదవులు వస్తాయని



అపోహలు ఉన్నాయి. అలాంటి అపోహలు తొలగేలాగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం ఎన్నికల సమయంలో ఎవరైతే కష్టపడ్డరో వారికి న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ పామిడి పట్టణంలో కష్టపడిన వారికి న్యాయం జరిగింది ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీలో కష్టపడితే పదవులు దక్కడమేకాక గుర్తింపు ఉంటుందని వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆర్.డి.ఓకి సిఎం ,డిప్యూటీ సిఎం పోటోలు అందజేత

**రాజంపేట సూర్య వాస్తవం :**జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం నూతనముగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని సూచించగా ఆప్రకారం జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు గురువారం రాజంపేట ఆర్.డి.ఓ కార్యాలయము నందు ఆర్.డి.ఓని కలిసి వారికి చిత్రపటాలను అందించారు. ఆర్.డి.ఓని రాజంపేట రెవిన్యూ డివిజన్ పరధిలో గల అన్ని మండల కార్యాలయములలో చిత్రపటాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించాలని యల్లటూరు శ్రీనివాస రాజు కోరారు. ఎవరైనా ఏర్పాటు చేయలేని సందర్భంలో మేము అందిస్తామని ఆర్.డి.ఓ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్,కడిమెళ్ల శ్రీనివాస రాజు,షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి,పత్తి నారాయణ, మన్నేరు లక్ష్మి నరసయ్య, కోలాటం హరికృష్ణ, కొమ్మినేని సుబ్బరాయుడు, కొమ్మినేని శేఖర్



,కొమ్మినేని శివకుమార్, శ్రీను ,భాస్కర్ ,ఏనుగుల మల్లికార్జున, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి ,కంబాయి గారి బాలు, కోలాటం నరసింహ, నామాల శంకర ,మల్లం నరసింహ, వల్లంశెట్టి కిష్టయ్య ,మన్నేరు నాగ నరసింహులు, నారదాసు రామచంద్ర, గాజుల కుళాయప్ప పాల్గొన్నారు.

## మైనర్ బాలికను కిరాతకంగా హత్య చేసిన నిందితులను శిక్షించాలి

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం):** మహిళల మాన ప్రాణాలకు రక్షణ కరువైందని పాలన ఎవరిదైనా వీటిని అరికట్టలేకపోతున్నారని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు.గురువారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహం ముందు నంద్యాల జిల్లా ముచ్చు మర్రి గ్రామంలో మైనర్ బాలిక వాల్మీకి స్రవంతి కిరాతక హత్యను ఖండిస్తూ జే,ఏ,సీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు.ఈ



సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. మానవత్వం మంటగలిసేలా మైనర్ బాలికపై అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మహిళలపై నానాటికి అత్యాచార,హత్యలు పెట్రేగిపోతున్నాయని వృద్ధులు,బాలికలపై సైతం దారుణాలకు తెగబడటం మరింత బాధకరమన్నారు.విచ్చలవిడిగా మద్యం,డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావడం వలనే నేరాలు పెరుగుతున్నాయన్నారు.ఇదే విషయాన్ని రాష్ట్ర హోం మంత్రి స్వయంగా తెలిపారని మాదకద్రవ్యాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్ననప్పటికి యదేచ్ఛగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలు తుందన్నారు.స్రవంతిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులు కూడా మైనర్లే కావడం అటువంటి వారికి గంజాయి ఎలా వచ్చిందో తేల్చాలన్నారు.దుర్మార్గులు బాలికపై హత్యాచారం చేసి హతమార్చి కాలవలోకి శవం వేస్తే ఇప్పటికి శవం ఆచూకి లేదన్నారు. గతంలో చీరాల యువతి అత్యాచారం హత్య కూడా గంజాయి ముఠా చేసిందే అన్నారు.అలాగే అనకాపల్లిలో ప్రేమించ లేదని యువతిని కత్తితో దారుణంగా పొడిచి పరారైనా నిందితున్ని ఇంత వరకు వరుకు అరెస్టు చేయలేదని వాపోయారు. అనతి కాలంలోనే మహిళలపై అనేక ఘోరాలు జరుగుతున్న నివారించడంలో పోలీసులు, ప్రభుత్వం నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు.అదే విధంగా విద్యాలయాల్లో గంజాయి సరఫరా చేస్తూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న కనీస చర్యలు లేవన్నారు.కొన్ని చోట్ల ఏకంగా ఎమ్మెల్యే,మంత్రులు దృష్టికి గంజాయి భాధిత యువత తల్లి, దండ్రులు మా పిల్లలు గంజాయికి బానిసలుగా మారరు మీరే కాపాడాలని చేతులెత్తి దండం పెట్టుకున్నారంటే రాష్ట్రంలో గంజాయి ఎంత విచ్చలవిడిగా గంజాయి దొరుకుతుందో అర్థం చేసుకోవచ్చున్నారు.వరసగా జరుగుతున్న దారుణాలు చూసైనా ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు.సామాజిక వేదిక అది నారాయణ.బిసి,మైనార్టీ నాయుకులు ఈశ్వరయ్య.ధనంజయ్య.ఆశిఖ్. నాగేంద్ర.మురళి.నారాయణస్వామి.గోపాల్.ఓబులేసు.వివిధ కుల,ప్రజా, మహిళ సంఘాల నాయకులు శాంతమ్మ.మారెక్క ,పద్మావతి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై శ్రీ కల్యాణ శ్రీనివాసుడు అభయం

**తిరుపతి సూర్య వాస్తవం:**శ్రీనివాస మంగాపురం లోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాల్లో రెండో రోజైన గురువారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు అభయమిచ్చారు.ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. 10 నుండి 11 గంటల వరకు కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు.



## తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికి పూజ

**పాకాల సూర్య వాస్తవం:** పాకాల పంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీటి సమస్యని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం పరిష్కరించారు.పొగతోటలో ఉన్న నూతన బోరు నుండి రెండు కిలోమీటర్ల మేర పైపు లైన్ నిర్మాణానికి టిడిపి నాయకులు,మహిళా నాయకురాళ్లు,కుటుంబ సభ్యులు కలిసి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, టిడిపి నాయకులు,మహిళా నాయకురాలు,కుటుంబ సభ్యులు కలిసి పూజ నిర్వహించి ప్రారంభించారు.

## సుగవాసిని కలిసిన టిడిపి నాయకులు.

**రాజంపేటటౌన్ సూర్య వాస్తవం:**తిరుమల తిరుపతి మాజీ దేవస్థాన పాలక మండలి సభ్యులు సుగవాసిప్రసాద్ బాబును నందలూరు రాజంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్లు కలిశారు. గురువారం రాయచోటిలోని సుగువాసి ప్రసాద్ బాబు స్వగృహంలో కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. అలాగే ఇన్చార్జి బాధ్యతలపై కూడా మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ఉంటే రాజంపేట తెలుగుదేశం విజయం సాధించి ఈరోజు మంచి స్థానంలో ఉండేదని ఆశాభావం చేశారు. ఏది ఏమైనా సుగవాసి కుటుంబం రాజంపేట తెదేపా నాయకులకు అందుబాటులో ఉంటుందన్నారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పేవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
Interlocking Pavers
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
ఇట్లు మీ....
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111